
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్టాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు, మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 227 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 27 ఆగష్టు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## మంకీపాక్స్ కు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు




## ఢిల్లీకి కేటీఆర్ తో 20 మంది ఎమ్మెల్యేలు.




## ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది

### బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం- ఎంపీ పురందరేశ్వరి




రాజమండ్రి:(**అఖండ భూమి**)

బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి బీజేపీ ఎంపీ పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అప్పట్లో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల

# ఏపీని హడలెత్తిస్తున్న మంకీఫాక్స్..

## ప్రభుత్వం కీలక నిర్ణయం




విజయవాడ (**అఖండ భూమి**)

ప్రపంచవాప్తంగా హడలెత్తిస్తున్న మంకీఫాక్స్ ?వ్యాధి వ్యాప్తిని అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. దుబాయ్?నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీఫాక్స్? లక్షణాలు ఉన్నాయనంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.

ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. ఇందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది. దేశంలో మంకీఫాక్స్?కేసులు పెరుగుతున్నందున ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీలో మంకీ ఫాక్స్ ?కేసులు నమోదైతే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసింది. సూపర్? స్పెషాలిటీ బ్లాక్?లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్? డాక్టర్? వెంకటేష్? తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు.

# ఇంకో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం

తెలంగాణ (**అఖండ భూమి**)

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముప్పై వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేశామని, ఇంకో ముప్పై ఐదు వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం చిత్తశుద్ధి తో పని చేస్తున్నామని, సివిల్స్ విద్యార్థులకు అతస్థైర్యం ఇవ్వడం కోసం మా ప్రయత్నమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొందరికి లక్ష చిన్నది కావచ్చు.. కొందరికి లక్ష ఎక్కువ కావచ్చు అని, కానీ మేము మీకు అండగా ఉన్నాం అని చెప్పడం కోసం మా ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. మీరు మా కుటుంబ సభ్యులు అని చెప్పే ప్రయత్నం మాది అని, చాలా కాలం సచివాలయం లేదని, సచివాలయం వచ్చాకా.. ఎవరికి అనుమతి లేదన్నారు. అలాంటి పరిస్థితి నుండి ఇది ప్రజలది అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేశామని ఆయన తెలిపారు. అందుకే మిమ్మల్ని కూడా ఇక్కడికే రప్పించామని, ఇంటర్వ్యూలలో కూడా ఐఏఎస్ కి సెలక్ట్ అవ్వాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'మన పిల్లలు ఎందుకు ఐఏఎస్ లుగా ఎందుకు ఎంపిక కాకూడదు అని మేము ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పరీక్షల మీద దృష్టి పెట్టండి. తెలంగాణలో విద్య సర్టిఫికెట్ కోర్సులకు పరిమితం




## విశాఖలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

విశాఖ(**అఖండ భూమి**)

నేటి నుంచి అగ్నివీర్ నియామక ప్రక్రియలో భాగంగా విశాఖపట్నం పోర్టు స్టేడియంలో భారీ ఆర్మీ ర్యాలీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 5వ తేదీ వరకూ జరిగే ఈ నియామక ప్రక్రియలో వివిధ రకాల పరీక్షలు పెట్టే అవకాశం ఉంది. పదో తరగతి ఉత్తీర్ణతతో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్




## కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తాడిపత్రి నియోజకవర్గ బహిష్కరణ వేటు..

అనంతపురం:(**అఖండ భూమి**)




వైసీపీ నాయకుడు, అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఊహించని దెబ్బే తగిలింది. ఆయనపై జిల్లా ఎస్పీ జగదీశ్ నియోజకవర్గ బహిష్కరణ వేటు వేయడం ఆ పార్టీ వర్గాలను షాక్ కు గురిచేసింది. తాము అనుమతి ఇచ్చే వరకు నియోజకవర్గంలోకి అడుగు పెట్టడానికి వీల్లేదని ఎస్పీ తేల్చి చెప్పారు. ఈ మేరకు పెద్దారెడ్డి ఇంటికి నోటీసులు పంపించారు. దీంతో తాను తాడిపత్రికి వెళతానని, అక్కడి నుంచే రాజకీయాలు చేస్తానని పెద్దారెడ్డి చేసిన ప్రతిజ్ఞకు బ్రేక్ పడినట్లయింది. ఎస్పీ నోటీసులను ఆయన ఎలా ఎదుర్కొంటారో చూడాల్సి ఉంది.

## టీడీపీలోకి మాజీ మంత్రి బాబుమోహన్..! ఎన్టీఆర్ భవన్‌లో బాబుతో భేటీ




తెలంగాణ (**అఖండ భూమి**)

రాజకీయ జన్మనిచ్చిన టీడీపీలో తిరిగి సినీనటుడు బాబుమోహన్ చేరబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. చంద్రబాబుతో బాబుమోహన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. చేరికలకు పార్టీ అధినేతకు గ్రీన్ సిగ్నల్.ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి పార్టీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. బాబుమోహన్ సైతం భవన్‌కు వచ్చి బాబుతో

## ఈ నెల 28వ తేదీన విశాఖకు

### ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి లోకేష్..

విశాఖ:(**అఖండ భూమి**)

ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఈ నెల 28వ తేదీన విశాఖ నగరానికి వెళ్లనున్నారు. నాలుగు రోజుల పాటు లోకేష్ విశాఖలోనే పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత లోకేష్ విశాఖను సందర్శించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. విజయవాడ నుంచి 28వ తేదీ సాయంత్రం బయలుదేరి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి




## హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ కారు..

### అందులో మొదటగా ప్రయాణించిన మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ(**అఖండ భూమి**)

ఇటీవలే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. పర్యటనలో భాగంగా ఆయన అక్కడ డ్రైవర్ లెస్ కారులో ప్రయాణించారు.

అనంతరం తన అనుభూతిని తెలియపరిచారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలైన



# ఏపీని హడలెత్తిస్తున్న మంకీఫాక్స్..

అంతటా అప్రమత్తం..

ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. డబ్యూహెచ్ఓ ?హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. అన్ని రాష్ట్రాల్లో టెస్టింగ్? కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. అన్ని విమానాశ్రయాలను కూడా అప్రమత్తం చేసి విదేశాల నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని తెలిపింది. పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్ లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఇందుకోసం కోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎటువంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు. ఇందులో భాగంగా ఏపీలో మొదటిసారిగా విజయవాడలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు.

లక్షణాలివే.. అయినా భయపడాల్సిన పనిలేదు..

ఈ సమస్య రాగానే జ్వరం, నొప్పులు, విపరీతమైన చలి, చర్మంపై దద్దర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతునొప్పి వంటి సమస్యలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇది వచ్చిన వారికి సన్నిహితంగా ఉండడంతో వస్తుంది. చెమట, ఇతర శరీర ద్రవాల వల్ల ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని, వ్యాధి వచ్చిన వారు వాడే వస్తువులు, బట్టలు, మంచం, దిండు వంటివి వాడడం వల్ల కూడా వస్తుందని పేర్కొంటున్నారు. అయితే మంకీపాక్స్ కోవిడ్ లా ప్రమాదకారి కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తేల్చేసింది. కొవిడ్ సమయంలో వ్యవహరించిన తరహాలోనే అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని పేర్కొంది.

మంకీ ఫాక్స్? నిర్ధరణ కిట్? రూపొందించింది మన రాష్ట్రంలోనే..

మంకీఫాక్స్? నిర్ధరాణ కోసం విశాఖ మెడిటెక్?తొలి ఆర్టీ పీసీఆర్? కిట్?ను రూపొందించింది. ఈ కిట్?కు ఐసీఎంఆర్?, సీడీఎస్?సీవో నుంచి అత్యవసర అనుమతి కూడా లభించింది. కరోనా సమయంలో అనేక దేశీయ ఆరోగ్య సంబధింత ఉత్పత్తులను అందించిన మెడ్‌టెక్ జోన్ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తొలి ఆర్టీ - పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేయడంతో రాష్టానికి ఓ మంచి గుర్తింపు వచ్చినట్లయింది. గత శనివారం ఈ కిట్?ను ఆవిష్కరించారు.

# ఇంకో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం

అవుతుంది. పరిశ్రమలు పెట్టడానికి వచ్చే వాళ్లంతా .. వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ళ కోసం వెతుకుతున్నారు. విద్యార్దులకు.. కంపనీ లకు గ్యాప్ కనిపిస్తుంది. అందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు. వచ్చే ఏడాది నుండి స్పోర్ట్స్ యూనివర్సిటీ. గచ్చిబౌలి స్పోర్ట్ విలేజ్ పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. ఈ ఏడాది బడ్జెట్ లో ఐదు వేల కోట్లు పెట్టాం.. 100 నియోజక వర్గాల్లో కట్టబోతున్నం. పది పదిహేను రోజుల్లో %ఐఏ% ల నియామకం. గతంలో పరీక్షలు పెట్టాలి అని ఆందోళన జరిగేది. ఇప్పుడు మేము పరీక్ష పెడుతుంటే..కొందరు వద్దు అని ఆందోళన చేయిస్తున్నారు. కొందరు ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. గతంలో ఇలాగే రెచ్చగొట్టి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్ళ త్యాగం మీద రాజకీయం చేశారు. వాళ్ళ ఉద్యోగాలు పొగానే మళ్ళీ విద్యార్థుల రెచ్చగొడుతున్నారు. విద్యార్దులు ఎందుకు.. బావ బమ్మార్దులు దుక్కలెక్క ఉన్నారు.. మీరు దీక్షలు చేయండి అని నేను చెప్పిన. విద్యార్దులు కుట్ర లకు లొంగ కండి. సివిల్స్ ఇంటర్వ్యూలకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. మా ప్రాధాన్యత రైతులు..విశ్వ విద్యాలయం .. ఉద్యోగాలు. గత పాలకులకు ప్రాధాన్యత ఇది కాదు.. భవనాలు%ఔ%ఆస్తులు వారి ప్రాధాన్యత.. నల్గొండ జిల్లాలో ఎస్పైల ఎంపిక ఎక్కువ ఉంటుంది. 30 ఏండ్ల నుండి అక్కడ పోటీ ఎక్కువ. ప్రతి గ్రామంలో పోటీ పెరిగితున్నాయి . సివిల్స్ కూడా అలాగే పోటీ పడాలి.

మెయిన్స్ కి వెళ్ళాలి.. మీకు ఏ సమస్య వస్తె.. మీకు అన్నగా నేను అండగా ఉంట' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఈ నెల 28వ తేదీన విశాఖకు

## ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి లోకేష్..

నుంచి రోడ్డుమార్గాన నేరుగా విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి, పార్టీ ముఖ్యనేతలతో భేటీ అవుతారు. ఆ తరువాత అక్కడే బస్సులో బసచేస్తారు. ఈ నెల 29వతేదీ ఉదయం సీతంపేట రాజేంద్రనగర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి అల్పాహారం తీసుకుంటారు. అక్కడినుంచి జిల్లా కోర్టుకు వెళ్లి సాక్షి పత్రికపై దాఖలుచేసిన పరువునష్టం దావా కేసులో వాయిదాకు హాజరవుతారు. మధ్యాహ్నం పార్టీ కార్యాలయానికి చేరుకుని ముఖ్యనేతలు, పార్టీ కేడర్‌ను కలుసుకుంటారు. రాత్రికి అక్కడే బసచేస్తారు. ఈ నెల 30వ తేదీ ఉదయం పాఠశాలల పనితీరుపై విద్యాశాఖాధికారులతో సమీక్షించిన అనంతరం నగరంలోని ఒకట్రెండు పాఠశాలలను తనిఖీచేస్తారు. మధ్యాహ్నం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహింస్తారు. తరువాత పార్టీ కార్యాలయానికి చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. ఈనెల 31వ తేదీ ఉదయం తిరిగి విజయవాడ బయలుదేరి వెళతారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారిగా మంత్రి లోకేశ్ నగరానికి వస్తున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. ఇం

# విశాఖలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

పోస్టులతో పాటు 8వ తరగతి ఉత్తీర్ణతతో అగ్నివీర్ ట్రేడ్ మ్యాన్ పోస్టుల్ని భర్తీ చేయబోతున్నారు. పోర్టు స్టేడియానికి ఆదివారం అర్ధరాత్రి నుంచి అభ్యర్థులు భారీగా చేరుకుంటున్నారు. ఇక, ముందుగా రిజిస్టర్ చేసుకొని అడ్మిట్ కార్డులు తీసుకున్న వారికి మాత్రమే నియామక ప్రక్రియలో పాల్గొనేందుకు ఛాన్స్ కల్పించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, కాకినాడ, ఏలూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన యువకులు ఈ ర్యాలీలో పాల్గొనబోతున్నారు. అడ్మిట్ కార్డుల కోసం ఇండియన్ ఆర్మీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన ప్రతి ఒక్క ధృవపత్రంతో అభ్యర్థులు హాజరవ్వాలని అధికారులు సూచించారు. కాగా, పూర్తి పారదర్శకంగా అగ్నివీర్ నియామక ప్రక్రియ జరుగుతుందనీ.. దళారుల్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని రక్షణ మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. ఆర్మీ ర్యాలీకి సంబంధించి పోర్టు స్టేడియంలో అభ్యర్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కలెక్టర్ హరేందీర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పర్యవేక్షించారు. ప్రతి రోజూ 500 నుంచి 800 మంది యువకులు ఈ ర్యాలీలో పాల్గొనే ఛాన్స్ ఉందని అధికారులు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ కారు..

విషయం తెలిసిందే. ఇప్పుడెందుకు ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నానంటే.. ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

సోమవారం ఆయన కందిలో ఉన్న ఐఐటీ హైదరాబాద్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ రహిత కారును పరిశీలించారు. అనంతరం అందులో కొంతదూరం ప్రయాణించారు. ఆ తరువాత ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రైవర్ లెస్ కారు అద్భుతంగా ఉందన్నారు. దీనిని రూపొందించిన హైదరాబాద్ ఐఐటీ దేశానికే గర్వకారణమన్నారు. అయితే, ప్రయోగ దశలో ఉన్న ఈ డ్రైవర్ లెస్ సాంకేతికత త్వరలోనే ఆచరణలోనికి రావాలంటూ మంత్రి ఆకాంక్షించారు. ఏఐ సేవలను అన్ని రంగాల్లోనూ వినియోగించుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

# మంకీపాక్స్ కు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు

విజయవాడ **(అఖండ భూమి)**

దేశంలో మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి.. దీంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో మంకీపాక్స్?కు ప్రత్యేక వార్డును వైద్య అధికారులు ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కేసులు వస్తే సంసిద్ధంగా ఉండేలా ఆరు పడకలతో ప్రత్యేక వార్డును అధికారులు ఏర్పాటు చేశారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల ఇంజెక్షన్లు సిద్ధం చేసిన వైద్య అధికారులు.. మంకీపాక్స్ కు సపోర్టు ట్రీట్మెంట్ మాత్రమే ఉందంటున్న వైద్యులు.. ప్రత్యేక మందు అనేది మంకీపాక్స్ కు లేదని వెల్లడించారు. అయితే, ఒకరి నుంచి ఒకరికి మంకీపాక్స్ పాకే అవకాశం ఉంది అని వైద్యులు తెలిపారు. ఐసోలేషన్ వార్డు ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. వదంతులను ప్రజలు నమ్మవద్దని, ఒకవేళ ఆ వ్యాధి వ్యాప్తి చెందితే తగిన చర్యలు తీసుకునేందుకు అన్ని విధాలుగా తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

# ఢిల్లీకి కేటీఆర్ తో 20 మంది ఎమ్మెల్యేలు.

ఢిల్లీ**(అఖండ భూమి)**

తీహార్ జైల్లో ఉన్న ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటీషన్‌పై సుప్రీంకోర్టు మరి కొద్ది గంటల్లో తీర్పు వెలువరించనుంది.

ఆ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ ఢిల్లీ వెళ్లారు .. చెల్లెలి కోసం ఆయన వెళ్తే పెద్ద విశేషం ఏమీ కాదు. అయితే తన వెంట పలువురు కీలక నేతలను, ఎమ్మెల్యేలను వెంట పెట్టుకుని వెళ్లడం హాట్ టాపిక్‌గా మారింది. కవితకు ఈ సారి బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు పూర్తి నమ్మకంతో ఉన్నాయి. అందుకే ఆమెను సాదరంగా తోడ్కొని రావడానికి కేటీఆర్ టీమ్ హస్తిన వెళ్లిందా? ఒక వేళ బెయిల్ రాకపోతే పరిస్థితి ఏంటి?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మళ్లీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. తనతో పాటు 20 మంది పార్టీ ఎమ్మెల్యేలు, పలువురు కీలక నేతలను కూడా కేటీఆర్ తీసుకెళ్లారు %ౌ% శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వారంతా హస్తినకు బయల్దేరి వెళ్లారు. కేటీఆర్ హస్తిన పర్యటన తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి వెళ్తున్నారు సరే.. మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలు ఎందుకు.. ..ఢిల్లీ వేదికగా ఏం చేయబోతున్నారు..అనేదానిపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇరుక్కుని.. అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్నారు. ఇప్పటికే చాలా సార్లు ఆమె బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, రౌస్ అవెన్యూ కోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ అన్ని చోట్లా ఎదురు దెబ్బలే తగిలాయి. మరోవైపు.. చెల్లిని జైలు నుంచి బయటికి తీసుకురావడానికి కేటీఆర్ చేయని ప్రయత్నం లేదు. ఇటీవలే ఆయన హరీష్‌రావుతో కలిసి ఢిల్లీ వెళ్లి నాలుగు రోజులు మకాం వేసి వచ్చారు. పలువురు న్యాయనిపుణులతో చర్చించి.. బెయిల్ కోసం ప్రయత్నించినా ఏదీ వర్కవుట్ కావట్లేదు.

సుప్రీంకోర్టులో మంగళవారం కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన బృందంతో ఢిల్లీకి పయనమయ్యారు %ౌ%ఈసారి తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది బీఆర్ఎస్.. లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు బెయిల్ రావడంతో.. గులాబీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. జులై ఒకటిన కవితకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. దాంతో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు.. ఈ నెల 20న దానిపై విచారించిన న్యాయస్థానం ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంతో వాయిదా వేసింది. మరి కొద్ది గంటల్లో దానిపై విచారణ జరగనుండటంతో.. కచ్చితంగా కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ ఆశిస్తోంది.

# టీడీపీలోకి మాజీ మంత్రి బాబుమోహన్..!

## ఎన్టీఆర్ భవన్‌లో బాబుతో భేటీ

భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలు చర్చించారు. త్వరలోనే టీడీపీలో బాబుమోహన్ చేరనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎప్పుడు చేరేది త్వరలోనే క్లారిటీ రానున్నట్టు సమాచారం. పార్టీ బలోపేతంపై అడుగులు వేస్తున్న అధిష్టానం..ఆ దిశగా ఎవరు వచ్చినా పార్టీలోకి ఆహ్వానించనున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటనలో బాబు మోహన్ చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. గతంలో పార్టీని వీడిన వారితో ఇప్పటికే కొంతమందితో మాట్లాడినట్టు సమాచారం. ఎవరెవరు పార్టీలో చేరుతారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది

మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని పురందేశ్వరి పేర్కొన్నారు. 2014 లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980 వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మందీ పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని పురందేశ్వరి పేర్కొన్నారు. చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారన్నారు. అందువల్లనే ఎన్నికల్లో సీట్లు తగ్గాయన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. రాజ్యాంగానికి కట్టుబడి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు.

# బహిష్కరణ వేటు..

బహిష్కరణకు కారణమేమిటి?

తాడిపత్రిలో పోలింగ్ రోజు, అనంతరం జరిగిన ఘర్షణలకు పెద్దారెడ్డి ప్రధాన కారకుడు. వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్న క్రమంలో ఇరు వర్గాల నేతలను తాడిపత్రి నుంచి బయటకు పంపించేశారు. పలు కేసులు నమోదు చేశారు. కొంతకాలం తర్వాత కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. పోలీసులకు జామీను ఇచ్చిన 15 రోజుల తర్వాత మాత్రమే తాడిపత్రిలో అడుగుపెట్టే అవకాశముంది. అయితే జామీను తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది పెద్దారెడ్డి ఆరోపణ. తాను ఓడినా గెలిచినా ఫ్యాక్షన్ చేస్తానని పెద్దారెడ్డి గతంలో ప్రకటన చేసినందున ఆయనను జిల్లా నుంచి బహిష్కరించాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేస్తూ వచ్చారు. వైసీపీ హయాంలో టీడీపీ నాయకుడు పొట్టి రవిని అయిదేళ్లపాటు రాష్ట్రం నుంచి బహిష్కరించిన విషయాన్ని ఉదహరించారు. మొత్తం మీద అనుమతి లేకపోయినా తరచూ తాడిపత్రిలో అడుగుపెడుతూ అల్లర్లకు ఉసి గొలుపుతున్నారనేది ఆయనపై వేటుకు ప్రధాన కారణం.

తాడిపత్రి మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు చేసిన హెచ్చరిక కూడా ఇందుకు కారణమేనని చెప్పవచ్చు. అనంతపురంలో ఎస్పీని కలిసిన వైసీపీ నేతలందరి ఇళ్ల వద్ద 29వ తేదీ ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, అస్మిత్ రెడ్డి సహా మా అందరిపైనా లెక్కకు మిక్కిలిగా తప్పుడు కేసులు నమోదు చేయించిన నరరూప రాక్షసుడికి మద్దతుగా నిలుస్తారా అని వారు ప్రశ్నించారు. దీన్ని నిరసిస్తూ తాము 29న ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే పెద్దారెడ్డి పై వేటు పడటం చర్చనీయాంశంగా మారింది. ఇరు పక్షాల నాయకులు తాడిపత్రిలో ఉంటే ఇలాంటి ఘర్షణలే ఉంటాయని డీజీపీ నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. దీంతో గెలిచిన జేసీ అస్మిత్ రెడ్డి కుటుంబాన్ని అలానే ఉంచి.. వివాదాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకుడు, పెద్దారెడ్డిని నియోజకవర్గం నుంచి బహిష్కరిస్తూ.. ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# జొన్నాడ-ఆలమూరు ప్రధాన రహదారికి టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మత్తులు.

ఆలమూరు(**అఖండ భూమి**)



ఆలమూరు మండలం జొన్నాడ-ఆలమూరు ప్రధాన రహదారి గోతుల మయమై వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తూ ఉండడంతో జొన్నాడ టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల వల్ల రహదారి మరమ్మత్తులు సాధ్యపడడం లేదని అధికారులు తెలియజేయడంతో పాటు వర్షాలు తగ్గిన తర్వాత త్వరలో ఈ రహదారి మరమ్మత్తులు చేపట్టనున్నట్లు చెబుతూ ఉండడంతో, జొన్నాడ టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లమిల్లి జ్యోతి రెడ్డి, తమలంపూడి రామకృష్ణారెడ్డి, గొడవర్తి బాబి తదితరులు రంగంలోకి దిగి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినట్లు వారు తెలిపారు.

# ఆర్మీ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు వసతి సౌకర్యం

## అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి


కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)



విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో ఆర్మీ ర్యాలీలో ఏజెన్సీ ప్రాంతాల నుండి పాల్గొనే అభ్యర్థులందరికీ ఉచిత వసతి సౌకర్యం కల్పించ నున్నట్లు అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు గొడ్డేటి మాధవి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. అగ్ని వీర్ నియామకం ప్రక్రియలో భాగంగా ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆర్మీ ర్యాలీలో పాల్గొనే అరకు పాడేరు రంపచోడవరం అభ్యర్థులందరికీ ఉచితంగా వసతి సౌకర్యం కల్పించనున్నట్లు ఆమె తెలిపారు అలాగే ఇతర వివరాల కొరకు 8466007978, 95 81 27999 9 నంబర్లను సంప్రదించాలని అమె సందర్భంగా తెలియజేశారు

# గుమ్మిలేరు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమం.

ఆలమూరు(**అఖండ భూమి**)



ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 26 నుంచి 28 వరకు మహా సంప్రోక్షణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం రెడ్డి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఇటీవల పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికావడంతో స్వామివారికి మహా సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 26,27,28 తేదీలలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి మహా సంప్రోక్షణ వేద పండితుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి గుమ్మిలేరు గ్రామానికి చెందిన వంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 28న సంప్రోక్షణ అనంతరం స్వామివారికి కల్యాణోత్సవం తదుపరి భారీ అన్న సమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గుమ్మిలేరు శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరిగే మహా సంప్రోక్షణ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

# ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి.

## ఎంపీ గంటి హరీష్ మాధుర్ స్పష్టమైన హామీ.

ఆలమూరు (**అఖండ భూమి**)



:ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిధిలావస్థకు చేరిందని నూతన భవనం నిర్మించాలని కోరుతూ ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రెటరీ గారపాటి త్రిమూర్తులు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీ హరీష్ మాధుర్ ను ఆయన కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రం అందజేశారు. వివరాలన్నీ పరిశీలించిన మీదట ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ హరీష్ మాధుర్ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఇప్పటికే కళాశాల నూతన భవన నిర్మాణం, అభివృద్ధి నిమిత్తం స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఉన్నతాధికారులను కలిసి కళాశాల అభివృద్ధిపై తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఇప్పుడు ఎంపీ సైతం తన వంతు సహకారం అందిస్తానని చెప్పడంతో ఇక ఆలమూరు కళాశాల అభివృద్ధి త్వరలోనే సాకారం అవుతుందని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సచివాలయం నిర్మించారు! వదిలేశారు?

## చిన్న భవనంలో ఇబ్బంది పడుతున్న సిబ్బంది

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)






ప్రజలందరికీ ఒకే చోట సేవలందించాలని సదుద్దేశంతో గత ప్రభుత్వ హాయములో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయం భవనాలను అట్టహాసంగా నిర్మాణాలు చేపట్టారు. మండలంలో 22 సచివాలయ భవనాలు నిర్మాణాలు చేపట్టారు. దీనిలో భాగంగానే అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు అయిన గొడ్డేటి మాధవి స్వగ్రామమైన శరభన్నపాలెం లో సచివాలయ భవనాన్ని నిర్మించారు. కానీ సచివాలయం భవనం అలంకార ప్రాయంగా ఉంది తప్పితే ఎటువంటి సేవలు అక్కడ అందివ్వడం లేదు. శరభన్నపాలెం గ్రామంలో విధులు నిర్వహించే సచివాలయ ఉద్యోగులు గ్రామంలో చాలీచాలని భవనంలో విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు వారికి ఉత్పన్నమయ్యాయి. ఈ సచివాలయ భవనం గుత్తేదారుడు ఇంకా కొద్దిపాటి పనులు చేయాల్సి ఉందని ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో నిర్మాణాలు చేపట్టడం లేదని గుత్తేదారుడు తెలిపారని స్థానిక సర్పంచ్ కి మూడు సత్యనారాయణ తెలియజేశారు. కానీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని అడిగితే నాలుగు లక్షల రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉందని పనులు పూర్తిచేస్తే బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని జెఇ తెలిపినట్లు సర్పంచ్ తెలిపారు కానీ సచివాలయంలో పనిచేసే ఉద్యోగస్తులు అందరూ మహిళలే కావడంతో వారి వ్యక్తిగత అవసరాల కోసం కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా సచివాలయాన్ని భవనాన్ని పూర్తిచేసి ఉద్యోగస్తులకు అప్పగించాలని పలువురు కోరుతున్నారు. ఈ సచివాలయ భవన నిర్మాణం పై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారు

# దైవజనులందరికీ ప్రియమైన దేవుడు యేసు క్రీస్తు

## నియోజకవర్గ క్రిష్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్

వేపాడ (**అఖండ భూమి**)




దైవజనులకు యేసుప్రభువే ప్రియమైన దేవుడని నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఫాస్టర్ జి. ఫిలిప్ డేవిడ్ అన్నారు.నియోజకవర్గంలోని ఎల్ కోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్ లో గల పాల్ మెమోరియల్ చర్చిలో సోమవారం ఎల్ కోట మండలం ఫెలోషిప్ 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్ కోట ఫెలోషిప్ అధ్యక్షులు ఫాస్టర్ దేవప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన శుభసందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ మాట్లడుతూ యేసుక్రీస్తు ఆశీస్సులతో, దైవజనుల అభిమానంతో నన్ను క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్న నేపథ్యంలో అందరి సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతానన్నారు. ఇంతటి ఘన సన్మానం చేసిన దైవ జనులు, అభిమాన ఫాస్టర్లు అందరికీ ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ డేనియల్, బిషప్ పి.స్టీఫెన్ ప్రసాద్, బిషప్ వై. బెంజిమెన్, ఫాస్టర్ సాలెం రాజు,తదితరులు పాల్గొనగా పలువురు ఫాస్టరమ్మలకు చీరలు పంపిణీ చేశారు.

# వర్గీకరణపై సుప్రీం తీర్పు నిరసిస్తూ ఎస్సీఎస్టీ ఎంపీలు రాజీనామా చేయాలి.

## ఏపీ దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి ఈశ్వరరావు డిమాండ్.

వేపాడ (**అఖండ భూమి**)



వర్గీకరణ పై భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ బీజేపీకి మద్దతునిస్తున్న ఎస్సీ ఎస్టీ ఎంపీలు రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని అరిగిపాలెం గ్రామంలో తన స్వగృహంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఎస్సీ ఎస్టీలను విడదీసి వారి ఐక్యతను, అభివృద్ధిని దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల అభివృద్ధిని దెబ్బతీసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు సాగిస్తున్నప్పటికీ ఆయా ప్రభుత్వాల్లో పదవులను అనుభవిస్తున్న ఎస్సీ ఎస్టీ ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరి కాదన్నారు. కేంద్రంలోని బిజెపి ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వాల కుట్రే సుప్రీం తీర్పు అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు దాటుతున్నప్పటికీ రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులు రిజర్వేషన్ల లెక్క ప్రకారం 97% శాతం దళిత, గిరిజనులకు అందడం లేదన్నారు. దేశంలో నేటికీ పేదరికం కొట్టుమిట్టాడుతుందన్నారు. అస్పృషిత, సామాజిక రక్షణ లేని కులాలు తెగల అభివృద్ధికే రాజ్యాంగంలోని ఆర్టికల్ 341,342 లో కొన్ని హక్కులను చేర్చడం జరిగిందని అన్నారు. కానీ నేటికీ ఈ జాతులు, తెగలు అభివృద్ధి చెందకపోయినా ఈ జాబితాలోని కులాలను తెగలను విడదీసి విచ్ఛిన్నం చేసి భారత రాజ్యాంగం ద్వార రిజర్వేషన్లను నాశనం చేసి పూర్వీకులు వలె కూలీలుగాను పాలేరులుగా మార్చి అనగదొక్కాలని కేంద్రం, రాష్ట్రంలోని అగ్రకుల పార్టీలు, ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని గాలి ఈశ్వరరావు ఆరోపించారు.అలాగే రాజకీయ పదవుల్లో విభజన చేయకుండా విద్య ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ వర్గీకరణ పాటించమనడం దారుణం అన్నారు.ఇకపై అగ్రకుల పార్టీల ప్రయత్నాలు సాగవన్నారు. ఎస్సీ ఎస్టీలను పూర్తిగా అనగదొక్కాలని చూడడం ఘోరమన్నారు. అనైతికమైన రాజ్యాంగ విరుద్ధమైన తీర్పులను సుప్రీంకోర్టు ఇవ్వడం రాజ్యాంగ హక్కులను హరించడమే అన్నారు. న్యాయస్థానం ఈ తీర్పును తక్షణమే రద్దు చేయడంతో పాటు ఎస్సీ ఎస్టీల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పక్కాగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని గాలి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. కేంద్రంలోని అగ్రకుల బిజెపి ప్రభుత్వం,రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ మద్యం దుకాణం ఉద్యోగుల నిరసన

## కూటమి ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకోలు

ఎలమంచిలి (**అఖండ భూమి**)




ఎలమంచిలి సర్కిల్ పరిధిలో గల ప్రభుత్వ మద్యం దుకాణంలో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పి0చి ఆదుకోవాలని సోమవారం రోజు దిమిలి రోడ్డు అంబేద్కర్ బొమ్మ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మద్యం దుకాణం సూపర్వైజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఏపీ ఎస్ బి సి ఎల్ రాష్ట్ర యూనియన్ నాయకుల పిలుపుమేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం దుకాణాల్లో ఉద్యోగులు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 3,500 మద్యం దుకాణాల్లో 15 వేలమంది విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకుని రావడంతో తమ ఉద్యోగాలకు నూతన మద్యం పాలసీ వలన గత ప్రభుత్వం మాకు కల్పించిన ఉద్యోగాలు పోతే మా కుటుంబాలు అంతా రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి మద్యం దుకాణం ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీకి తాము వ్యతిరేకం కామని ప్రభుత్వం తమ కుటుంబాలకు ప్రత్యామ్నాయ మార్గంలో ప్రభుత్వ శాఖల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమం ఎలమంచిలి సర్కిల్ మద్యం దుకాణ ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో జరిగింది.

# రాపాక వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



ఆలమూరు(అఖండ భూమి)
రేవ.రాపాక పాల్ మేరి దంపతులు ద్వితీయ కుమారుడు నవీన్ జాయ్-మౌనిక ల పెళ్ళి వేడుక కొత్తూరు సెంటర్ లోని ఎస్ జెఆర్ ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగినది. ఈ వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధువరులను ఆశీర్వదించిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలమూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ చల్లా నానాజీ, మాజీ జెడ్పిటీసి రామానుజుల శేషగిరిరావు, వెత్సా నానాజీ, కడియాల శ్రీను, నార్గని సెంథిల్ కుమార్.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....

ఎస్ రాయవరం(అఖండ భూమి)
మండలంలో పలు కోనవాని పాలెం, పెట్టి గొల్లపల్లి, ఎస్ రాయవరం, రామయ్యపట్నం, పెద్ద గుమ్ములూరు గ్రామాలలో, ఈరోజు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాలకు భక్తులు సందర్శించి భక్తి శ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించి. వారి పిల్లాపాపలను ఆరోగ్య విద్య వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారి కి అర్చనలు అభిషేకాలను ఏర్పాటు చేసి భజనలతో కోలాటాలతో స్వామివారి పూజలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా భక్తులు నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు





# సబ్బవరంలో 912 కేజీలు గంజాయి పట్టివేత.....








అనకాపల్లి (అఖండ భూమి)
అనకాపల్లి జిల్లా సబ్బవరం లో సోమవారంనాడు 912 కేజీలు గంజాయిని పట్టుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. వచ్చిన సమాచారం మేరకు ఒక లారీలో గంజాయి డ్రైవర్ క్యాబిన్లో ఒక బాక్స్ లాంటిది అమర్చి అందులో 450 ప్యాకెట్స్ ని అమర్చినట్టు పేర్కొన్నారు. దీని విలువ సుమారు 55 లక్షల విలువ ఉంటుందని అంతనా వేశారు బండిలో ఉన్నటువంటి ఇద్దరినీ అదుపులకు తీసుకొని వారి దగ్గర ఉన్న నాలుగు సెల్ ఫోన్ ని స్వాధీనపరుచుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్పీ దీపిక వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి రవాణాలు జరగకుండా స్పెషల్ టీం టాస్క్ ఫోర్స్ పోలీసులను మరియు నాట్ నార్త్ ఆంటీక్ డాగ్స్ ను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ దగ్గర ప్లాజా దగ్గర వాటిని ఉంచి వాటి ద్వారా ఎటువంటి అక్రమ గంజాయి రవాణా జరిగిన ప్రతిష్ట బందోబస్తుతో ఏర్పాటుచేసి పట్టుకోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## అన్నసమారాధనలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

## కేఆర్ పేటలో అలరించిన చిన్నారుల బండ్ల వేషాలు



వేపాడ (అఖండ భూమి)
మండలంలోని కుమ్మపల్లి, కృష్ణారాయుడుపేట, చినగుడిపాల,వేపాడ, వావిలపాడు, రామస్వామిపేట, బక్కునాయుడుపేట తదితర గ్రామాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుమ్మపల్లి, కేఆర్ పేట, చినగుడిపాలగ్రామాలతో పాటు పలు గ్రామాలలో భారీ అన్నసమారాధనలు ఏర్పాటు చేయగా భక్తులు వేలాదిగా పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. అలాగే కుమ్మపల్లిలో రాత్రి 7గంటల నుంచి వెంకటరమణమూర్తి పాటను ఏర్పాటు చేయగా, కే ఆర్ పేటలో కృష్ణుడి ఊరేగింపు, కృష్ణుడి వేషాలతో చిన్నారుల వేషధారణలు, ఉట్టి కొట్టడం,చినగుడిపాలలో కృష్ణుడి ఊరేగింపు డిజే వాయిద్యాలు, బ్యాండు మేళాలతో జనరంజకంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు చెల్లుబోని బాల బాబు, అల్లబోని పైడిబాబు, బోజంకి రామునాయుడు, కోన గంగునాయుడు, రమ, వేచలపు చంద్రరావు, అనుదంపతులు, శ్రీ కృష్ణా యాదవ సంఘం సభ్యులు బొబ్బిలి సన్యాసి నాయుడు, తోనంగి శ్రీను, కోన ఈశ్వరరావు, లండ అప్పన్న, గొలగాని కృష్ణమూర్తి, మంగరాజు, ఇతర పెద్దలు ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నేళ్ళు ఈరహదారి కష్టాలు?

## అభివృద్ధికి నోచుకోని దొగ్గపేట - నర్సంపేట రోడ్డు మీరైనా పట్టించుకోండి అంటూ ఎమ్మెల్యే కోళ్ళకు విజ్ఞప్తి



వేపాడ (అఖండ భూమి)
ప్రభుత్వాలు పాలకులు మారారు. అక్కడి ప్రజల తలరాతలు గాని, ఆయా గ్రామాల రహదారి దుస్థితి గాని ఏమాత్రం మారలేదు. ఎన్నికలపుడు హామీలు ఇస్తారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరు.మండలంలోని కుమ్మపల్లి శివారు దొగ్గపేట నుంచి ఎల్ కోట మండలం నర్సంపేట గ్రామాల మధ్య గల దూరం కేవలం రెండు కిలోమీటర్లు మాత్రమే. కానీ ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు దశాబ్ధాల తరబడి నేతలకు తీరిక లేదు. దాంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు నిత్యం నరకం చూస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మెటల్ రోడ్డు వేసి తారు నిర్మాణం రోడ్డు మరిచారు. ఇపుడు టీడీపీ అధికారంలోకి రావడంతో మీరైనా పట్టించుకోండి అంటూ ఆయా గ్రామాల ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని వేడుకుంటూ విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే కోళ్ల రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసేందుకు ఎస్టిమేషన్ వేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం ఉంది. ఈ సమాచారం కోసం పిఐయూ ఏఈ మానసను వివరణ కోరగా ఎస్టిమేషన్ వేయాల్సిందిగా ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆదేశించిన విషయం నిజమేనన్నారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు ఇంకా జరగలేదని నిధులు మంజూరు చేసిన వెంటనే టెండర్ పిలిచి పనులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# 30 వేలు కొట్టు వికలాంగుల సర్టిఫికెట్ పట్టు?

## ఇబ్బడిముబ్బడిగా సర్టిఫికెట్లు జారీ!

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)
వికలాంగుల సర్టిఫికెట్ కావాలా 30 వేల రూపాయలు ఇస్తే సర్టిఫికెట్ మీ ఇంటికే వస్తుంది. ప్రస్తుతం వికలాంగుల సర్టిఫికెట్లు పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వికలాంగులకు 6వేలు రూపాయలు పెన్షన్ పెంచడంతో ఎలాగైనా వికలాంగుల సర్టిఫికెట్ పొంది ప్రభుత్వం నుండి 6వేలు పొందాలనే అత్యాశతో అనేకమంది వికలాంగుల సర్టిఫికెట్లకు డబ్బులు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ఇది అదునుగా భావించిన కొందరు ఈ సర్టిఫికెట్లు తయారు చేయించేందుకు ఒక ముఠాగా ఏర్పడి అనేక గ్రామాల్లో తిరుగుతూ వారికి తెలిసిన వ్యక్తుల ద్వారా ఏ మాత్రం శరీరంలో లోపం ఉన్న వారిని గుర్తించి వికలాంగుల సర్టిఫికెట్లు రప్పించేందుకు ముందుకు వస్తున్నారు వికలాంగుల సర్టిఫికెట్ కావాలనుకునే వ్యక్తులు ముందుగా మీసేవ కేంద్రాల్లో , సచివాలయంలో గాని దరఖాస్తులు చేసుకోవాలి, అనంతరం మధ్యవర్తులు తో మాట్లాడుకున్న విధంగా వారి చెప్పినచోట హాస్పటలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. హాస్పిటల్లో ఇచ్చిన డేట్ కి వికలాంగులు సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ని మధ్యవర్తులు నేరుగా హాస్పటల్ తీసుకువెళ్లి డాక్టర్లతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం వారికి కొంత మొత్తం డబ్బులు ముట్ట చెప్తుంటారు. సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు అతి తక్కువ పర్సంటేజ్ వచ్చే అవకాశం ఉన్న డాక్టర్లతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం 80 , 90శాతం వరకు వేయించి వికలాంగుల సర్టిఫికెట్లు ఇస్తున్నారు ఆ సర్టిఫికెట్లును కూడా మధ్యవర్తుల ఇంటర్నెట్ నుండి డౌన్లోడ్ చేసి సర్టిఫికెట్లు అప్లై చేసుకున్న వ్యక్తి వద్దకు తీసుకువెళ్లి ముందుగా మాట్లాడుకున్న విధంగా సర్టిఫికెట్లు అప్పగించి డబ్బులు తీసుకుంటున్నారు. గతంలో వికలాంగులకు మూడు వేల రూపాయలు పెన్షన్ ఉండే సమయంలో 15 వేలకు మధ్యవర్తులు ఈ సర్టిఫికెట్లు అందించేవారు కానీ పెన్షన్ 6000 కు పెరగడంతో ఆ ధరను 30 వేల వరకు పెంచారు. ఈ విధంగా సర్టిఫికెట్లు అల్లూరి, అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా వికలాంగుల సర్టిఫికెట్లు దండ కొనసాగుతుంది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సర్టిఫికెట్లపై అనేక చర్యలు తీసుకోవడం జరుగుతున్న డబ్బులకు ఆశపడుతున్న డాక్టర్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఈ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ వికలాంగుల దందాపై దృష్టి సాధించకపోయినట్లయితే వికలాంగులు సర్టిఫికెట్లు ఈ రెండు జిల్లాల్లో చలామని అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలుస్తోంది అయితే ఏ మేరకు ఈ సర్టిఫికెట్లపై దృష్టి చేపడతారో వేచి చూడాల్సిందే.

# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు....






శంఖవరం(అఖండ భూమి)
మండల వ్యాప్తంగా గ్రామ గ్రామీణ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి, దీనిలో భాగంగా మండలంలోని శంకవరం కత్తిపూడి గ్రామంలో గల శ్రీ కృష్ణాష్టమి జయంతిని పురస్కరించుకొని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా అలంకరించారు, టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, వెన్న ఈశ్వరుడు (శివ)కృష్ణుని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కలియగంలో కల్మషాలను హరించి పుణ్యాలను ప్రసాదించే పర్వదినం కృష్ణాష్టమి దేశంలో ఎక్కడ వెతికిన శ్రీకృష్ణుడు చరిత్ర కనబడుతుందని అన్నారు, అనంతరం శంకవరం గ్రామంలో స్వామివారి గ్రామసభలో కోలాటం మేళతాళాలు వివిధ రకాల వేషధారణలో భారీ స్థాయిలో బాణాసంచా కాలుస్తూ గ్రామోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బుర్ర వాసు మేకల కృష్ణ రౌతు శ్రీను భగవాన్ రాజు ఇసరపు వరహాలు, సింహాద్రి కొల్లుబోయిన లోవసత్తిబాబు, కారుకొండ శ్రీను, కంచిపోయిన శ్రీను వెంకట్ తదితరులు పాల్గొన్నారు,

# అప్పుల బాధ భరించలేక రైతు రైలు కింద పడి ఆత్మహత్య



తుగ్గలి (అఖండ భూమి)
మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన మాల వారాధి పెద్ద పాపన్న (55) అనే రైతు బోల్లవానపల్లె గ్రామ సమీపం లో గుత్తి? పెండేకల్ రైల్వే లైన్ పై రైలు కిందపడి సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు మాల వారాది పెద్ద పాపన్న భార్య మాల వారాది వరాలమ్మ మాట్లాడుతూ తన మొదటి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, అలాగే రెండో కుమారుడు జీవనోపాధి కోసం హైదరాబాదులో పని చేసుకుంటూ ఉన్నారని, అంతేగాక తన కుమార్తెకు పెళ్లి కూడా చేయడం జరిగిందని తెలిపారు. అందువల్ల మాకు ఉన్న 6 ఎకరాల పొలంలో వ్యవసాయం కోసం జొన్నగిరి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో 2 లక్షల 15 వేలు అప్పు ఉందన్నారు . అలాగే మరో 12 లక్షలు ఇతరుల వద్ద పంటల కోసం కుటుంబ పోషణ కోసం అప్పులు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. వాటిని ఎలా తీర్చాలని మనోవేదన గురై రైలు కిందపడి తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తెలిపారు. మృతుని భార్య వరాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుత్తి రైల్వే ఎస్సై నాగప్ప కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఎస్సై శివ బసవరాజును కలిసిన దూపాడు గ్రామ సర్పంచ్ యానిబేరా అనూష, రమేష్

## త్రిపురాంతకం నూతన ఎస్సైగా శివ బసవరాజు బాధ్యతలు స్వీకరించారు.



ఎర్రగొండపాలెం (అఖండ భూమి)
త్రిపురాంతకం మండల%శీ% నూతన ఎస్సై గా భాద్యతలు స్వీకరించిన శివబసవరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన దూపాడు గ్రామ పంచాయత్ సర్పంచ్లిఎనిబెర అనూష , రమేష్ ఈ సందర్భంగా మండలంలోని ప్రజల సమస్యలను మరియు శాంతి భద్రతకై కృషి చేయాలని కోరారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.




తుగ్గలి (అఖండ భూమి)
మండలంలోని మామిళ్ళకుంట గ్రామంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్న ప్రసాదములు ఏర్పాటు చేయగా భక్తులు వేలాదిగా పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. అలాగే గ్రామంలో రాత్రి 7గంటలకు కృష్ణుడి ఊరేగింపు, కృష్ణుడి వేషాలతో చిన్నారుల వేషధారణలు, ఉట్టి కొట్టడం, డిజే వాయిద్యాలు, బ్యాండు మేళాలతో జనరంజకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీలర్ తిమ్మప్ప, హనుమప్ప, సుంకప్ప, ఎల్లప్ప, నీలకంఠ, గోవిందరాజులు, హనుమంతు, సుధాకర్, వాసు యాదవ్, వెంకటేష్, రాముడు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఇచ్ఛాపురం (అఖండ భూమి)

కృష్ణాష్టమి వేడుకలను స్థానికంగా ఘనంగా జరుపుకున్నారు. పలు వైష్ణవ దేవాలయాలలో వేకువజాము నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలను వేదమంత్రోచ్చారణల నడుము నిర్వహించారు. ఆయా ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. పలు ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. స్వర్ణ భారతి విద్యాసంస్థల ఆవరణలో ఆ విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. జ్ఞాన భారతి పాఠశాల, శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు కూడా పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాలలో రాధాకృష్ణుల వేషధారణలో పాల్గొన్నారు. అందరి ప్రశంసలు అందుకున్నారు. రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు ఎంతగానో అలరించారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను బాలకృష్ణుడిగా




తీర్చిదిద్దేందుకు ఎంతో ఉత్సాహాన్ని కనబరిచారు.శ్రీకృష్ణుని అలంకరణ చేసి, తలపై నెమలి పింఛం ఉంచి, చేతిలో మురళిని ఉంచి తమ పిల్లలను అందంగా అలంకరించి మురిసి పోయారు తల్లిదండ్రులు. పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టె కార్యక్రమాలను కూడా ఎంతో ఘనంగా నిర్వహించారు.

# ఉద్యోగుల బదిలలో ఈ సారి అయిన పశ్చిమ ప్రాంతానికి న్యాయము జరుగుతుందా!

ప్రకాశం జిల్లా /పుల్లలచెరువు(అఖండ భూమి)

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతముఅయినా యర్రగొండపాలెం. దోర్నాల. పెద్దరవీడు. పుల్లలచెరువు మండలలో వెలుగు సిబ్బంది అనగా ఏ. పి. యం. %జ. జ%. నియామకములో మొదటనుంచి ఈ ప్రాంతానికి జిల్లా అధికారులు వివక్షత చూపిస్తు ఈ ప్రాంతములో ఉన్న సీసీ కాలి స్థానాలను భర్తీ చేయకుండా జిల్లాకు దగ్గర ఉన్న ప్రాంతాలు అయినా మైదానప్రాంతాళలోనే ఎక్కువ సిబ్బందిని బదిలీ చేస్తూ జిల్లాకు దూరంగా ఉన్న ప్రాంతాలైన పశ్చిమ ప్రకాశం యర్రగొండపాలెం. దోర్నాల పెద్దారవీడు త్రిపురాంతకం పుల్లలచెరువు మొదలగు ప్రాంతాలకు అన్యాయం చేనస్తా వివక్షత చూపిస్తున్నారు అందువలన పశ్చిమ ప్రాంతముజిల్లాకు దూరంగా ఉన్న ప్రాంతాలతో డి. ర్. డి. ఏ,-వెలుగు పధకాలు పొగ్రెస్ రిపోర్ట్ లో వెనుకబడిపోతున్నాయి జిల్లా స్థాయి రివ్యూ మీటింగులలోనూ తేలికన్ఫిరెన్స్ లోను పశ్చిమ ప్రాంతములో ఉన్న సిబ్బందిని కొరతతో పొగ్రెస్ లో జిల్లా దగ్గర ఉన్న ప్రాంతాలలో పోటీపడలేకపోచున్నారు

ఈ ప్రాంతములో స్పెషల్ ప్రజాక్ట్ గా (ఐ. టీ. డి. ఎ )చెంచు క్రింద పుల్లలచెరువు. యర్రగొండపాలెం పుల్లలచెరువు మొదలగు ప్రాంతాలు ఉన్నాయి ఒక్కొక్క మండలానికి ఒక్కక్క సీసీ ఉండాలి ఒక దోర్నాల మండలానికి సీసీ ని ఇచ్చారు 5 సం. నుండి పుల్లలచెరువు మండలానికి యర్రగొండపాలెం. సీసీ లేరు అంతేకాకుండా గత 5 సం నుండి దోర్నాల మండలానికి ఒక ఎ. పి. యం. (చెంచు )ను ఇవ్వాలి కానీ ఎప్పటికి ఇవ్వలేదు అందుచేత సిబ్బంది కొరత ఉన్నందువల్లన్న చెంచులకు అందవలసిన పథకాలు అందకుండా వారు అభివృద్ధి దూరమై పోతున్నారు అంతేకాకుండా పుల్లలచెరువు మండలానికి ఎప్. పి ఓ. సీసీ ఉండాలి కానీ 5 సం నుండి ఆ పోస్ట్ కాళ్లినే ఉంది అయిన జిల్లా అధికారులు పట్టించుకోకుండా ఉన్నందున రైతు మిత్ర గ్రూపులకు సహాయము అందకుండా పోయింది ఈ సారియానా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతానికై దృష్టి పెట్టి న్యాయము చేస్తారని ఆసిస్తున్న పశ్చిమ ప్రజలు.

మరొక విషయం గత సం 2022-2023సం లలో మహిళ శక్తీ పథకం క్రింద ఒకొక్క మండలానికి ఒక్క ఆటో చొప్పున ఆటో టార్గెట్ ఇచ్చేనారు ప్రకాశం జిల్లాలో 38మండలలికి 38ఆటో ఇచ్చారు అందులో యస్సి. ఎస్టీ. లబ్దిదారులకు వెలుగు సిబ్బంది ఇప్పించివలసిన బాధ్యత వారిపై ఉంది కానీ గత ఆర్థిక సం 2022-2023 సం 12 ఆటో లు మాత్రమే జిల్లాలో ఐదారుగురు మాత్రమే గ్రౌండింగ్ మాత్రమే చేసి ఎపించడం జరిగింది కానీ పుల్లలచెరువు మండలంలో పనిచేయుచున్న ఏ. పి. యం. ఎక్కువ శ్రద్ద తీసుకొని యస్టి -1
ఎస్సి -2 ఆటో లు పేదల పట్ల పశ్చిమ ప్రాంతాముతో ఉన్న నిబద్ధతను పేదలపట్ల అంకితభావముతో పనిచేసి సిబ్బందిని ఈ ప్రాంతానికి నియమిచ్చుకోవాలని ఈ ప్రాంతాప్రజలు కోరుకొనుచున్నారు

జిల్లా గ్రామీణభివృద్ధి శాఖలో ఒకే పోస్ట్ లో 20సం నుండి పనిచేసి వెక్కులను కొనసాగిస్తున్నారు అంతేకాకుండా జిల్లలో దగ్గర ఉన్న సిబ్బందిని సం తరబడి జిల్లా హెడఆఫీసులో అవకాశం కల్పిస్తున్నారు జిల్లాలకు దూరంగా ఉన్న సిబ్బందిని హెడఆఫీసులో అవకాశం లేకుండ చేస్తున్నారు

# ఇచ్ఛాపురం జెసిఐ సేవలు అత్యుత్తమం

**- జె సి ఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గురు దత్ సింగ్ షామే**

**- బస్సు షెల్టర్ ప్రారంభం- పేదలకు నిత్యవసరాల పంపిణీ**





ఇచ్ఛాపురం (అఖండ భూమి)

ఇచ్ఛాపురం జేసిఐ క్లబ్ అత్యుత్తమ సమాజ హిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని జె సి ఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గురు దత్ సింగ్ షామే అన్నారు. ఇచ్ఛాపురం జెసిఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. చిదంబరేశ్వరపేట వద్ద ఇచ్ఛాపురం జెసిఐ క్లబ్ నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభించారు. అనంతరం 30 మంది పేదలకు ఒక్కొక్కరకు 700 రూపాయల విలువ గల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పాఠశాలలకు పంపిణీ చేయబోయే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లను ప్రారంభించారు. అనంతరం ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత స్థానిక విజె గ్రాండ్ లో నిర్వహించిన జెసిఐ సమావేశంలోజె సి ఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గురు దత్ సింగ్ షామే మాట్లాడారు.గత కొన్ని రోజులుగా 500 మొక్కలను నాటే కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇచ్ఛాపురం జేసిఐ అధ్యక్షుడు షణ్ముఖరావును,క్లబ్ సభ్యులను అభినందించారు. ఎంతో అంకితభావంతో, అవసరమైన వారికి నేరుగా లబ్ది అందే విధంగా సమాజ హిత కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ ప్రెసిడెంట్ సురేష్,వైస్ ప్రెసిడెంట్ సాయి సుధీర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈశ్వరరావు,,జోన్ కోఆర్డినేటర్ స్వరూప్ కుమార్,సభ్యులు నవీన్ కుమార్,ఢిల్లీ రావు,కాళ్ళ జయదేవ్,వెచ్చా రాము, వెచ్చ సంతోష్, రాజ్ కమల్,పవన్ కుమార్,దినేష్, ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంలో తనదైన ముద్ర వేసుకున్న డేవిడ్ రాజుకు ఘన నివాళులు.



యర్రగొండపాలెం (అఖండ భూమి)

యర్రగొండపాలెం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్ రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. దీంతో యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో సోమవారం ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళా పరిషత్ వ్యవస్థాప అధ్యక్షుడు డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు సారధ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంధర్భంగా డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు,టీడీపీ నాయకుడు మెడబలిమి అచ్యుత రావు మాట్లాడుతూ మాజీ సమితి అధ్యక్షుడు వేగినాటి కోటయ్య తర్వాత యర్రగొండపాలెంలో ఆ స్థాయిలో అభివృద్ధి చేసింది ఒక డేవిడ్ రాజేనని తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలో అంబేద్కర్ భవనం,క్రీడా వికాస కేంద్రం,ఆడిటోరియం, బాలికల వసతి గృహం, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల,ఆర్టీసీ బస్టాండ్ రూప కల్పన ఇలా చిరస్థాయిగా గుర్తుండి పోయే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరివాడుగా మంచి రాజకీయ వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారని అన్నారు.ఆయన లేని లోటు తీరనిదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంజీవరెడ్డి, కాశయ్య గౌడ్,బిజెపి నాయకులు దొంతా బాదరయ్య గౌడ్,విశ్రాంత ఉద్యోగులు ఐజయ్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో తీరని లోటు



మద్దికేర (అఖండ భూమి)

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం లో మద్దికేర మండలం బాయ్స్ హై స్కూల్ లో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న ఆర్ సూరి నారాయణరెడ్డి ఆదివారం రాత్రి 10 గంటలకు ఆరోగ్యం బాగా లేనందున పెరవలి నుండి గుంటకల్ ఆసుపత్రికి తీసుకువెళ్లతుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు గాలిలోకి కలిసిపోయాయి ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ బృందము మరియు గ్రామ ప్రజలు తీవ్ర దిగ్బ్రాంత్ కి గురయ్యారు గతంలో సూర్యనారాయణ రెడ్డి 1993లో పెరవల్లిలో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేశాడు 94 డీఎస్సీ లో మొట్టమొదటిగా 1995 బసినేపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 2009 సంవత్సరమున పెరవలి జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రమోషన్ పైన సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేశాడు 2017 సంవత్సరంలో మద్దికేర బాయ్స్ హై స్కూల్ లో సైన్స్ ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఆదివారం రాత్రి తన జీవిత కాలనీ ముగించుకున్నాడు సూర్యనారాయణ రెడ్డి భౌతి గాయానికి ఎందరో ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామస్తులు శ్లోకసముద్రంలో మురిగారు సోమవారం ఉదయం సూర్యనారాయణ రెడ్డి భౌతిక గాయాన్ని కోడుమూరు దగ్గర కోర్నూర్ గ్రామానికి తరలించడం జరిగినది రిపోర్టర్ ఖాదర్

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు వన్నెచింతలపూడి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సత్కారం

అమలాపురం (అఖండ భూమి)




స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్,మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారంఅందుకున్న అమలాపురం పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పిఈటీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న పరమట విష్ణు ప్రసాద్ ను తన స్వగ్రామమైన అమలా పురం రూరల్ మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నక్కా రాజా రత్న నాగ వాణి అధ్యక్షతన సన్మాన కార్య క్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడు తూ వన్నె చింతలపూడి గ్రామా నికి ఎంతోమంది ఉన్నతమైన స్థాయికి చేరారని అదే రీతిలో వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన విష్ణు ప్రసాద్ కు అవార్డు రావడం వన్నె చింతల పూడి గ్రామానికి గర్వకారణమని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా రాజా రత్న నాగ వాణి కృష్ణ, ఎంపీటీసీ పరమట నాగమణి, అగ్రికల్చర్ డైరెక్టర్ పరమట గంగా బుజ్జి బాబు,మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్ ,జంపన రఘు రాజు, పరమట చిట్టిబాబు కుంచే వెంకటేష్,పరమట సురేష్, మోర్త రంగారావు,కందేరి సంజీ వయ్య, వెంకటరమణ,పరమట భీమ మహేష్,వస్కా సత్యానం దం, నక్కా రాజాబాబు, కందేరి చిట్టిబాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్లోన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అమలాపురం (అఖండ భూమి)



అమలాపురం, 30వ వార్డు, రావులచెరువు శ్రీరామాలయం వద్ద శ్రీరామ సేవాసమితి అధ్యక్షుడుగొవ్వాలఅచ్యుతరామయ్య ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు, ఉట్టి ఉత్సవం, బాలబాలికలకు రాధ, శ్రీకృష్ణ వేషధారణ పోటీలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో విజేతలకు బహుమతులు అందజేశారు.కుమార్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ,కృష్ణతత్వా న్ని సరిగా అర్ధం చేసుకుంటే, కష్టాన్ని సైతం సంతోషంగా గ్రహించగలగడం,విజయ సాధనకు కావలిసిన పరిపక్వత లభిస్తాయన్నారు.డా. కె. వి. రమణకుమార్,డా. రాయుడు శ్రీరామచంద్రమూర్తి,పి.రామ మోహనారావు,గొవ్వాల నాగ రాజు,సుంకర ప్రసాద్, సలాది సాయిరామ్,కవురు సత్యనారా యణ,అనసూయ,ఇళ్ల వెంకటే శ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# వరాహ నదిలో కొట్టుకుపోయి వ్యక్తి మృతి....




(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, (అఖండ భూమి)

కోటగుంట్ల మండలం పెద్ద గొట్టువాడ గ్రామానికి చెందిన సుంకర పోతురాజు (60) ఆదివారం ఉదయం కోటవుట్ల మండలం ఉధృతంగా ప్రవహిస్తున్న వరాహ నదిలో జారిపడి పాడుతున్న గడ్డ ఉధృతంకి కొట్టుకుపోయి మరణించినట్లుగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలియజేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే... గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోటవుట్ల మండలం వరహానది ఉద్రుతంగా మారి ప్రయాణాలు చేయుటకు అనుకూలంగా లేని విధంగా కనిపిస్తుందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. ఈ క్రమంలో సుంకర పోతురాజు అవతలి ఒడ్డుకు చేరుకోవాలని తాపత్రయంతో సైకిలను భుజాన వేసుకుని అక్కడి గడ్డ దాటడం ప్రమాదమని తెలిసినా నదిలోకి దిగి నదిని దాటి అవతల కొడుకు చేరే క్రమంలో కాలుజారి వరాహ నదులు కొట్టుకుపోయి ప్రమాదం బారిన పడినట్లుగా గ్రామస్తులంతా తెలియజేశారు. స్థానికంగా ఉన్న కోటవుట్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రికి తీసుకొచ్చినప్పటికీ వైద్యులు చనిపోయాడని నిర్ధారించడం జరిగిందన్నారు.

# యానాం ప్రజలారా కళ్లు తెరవండి
## యానం రీజెన్సీ పరిశ్రమ తెరవకుండా
## పక్కరాష్ట్రానికి తరలింపుకు కారణాలు ఎంటి?




యానాం(**అఖండ భూమి**)
యానం ప్రజలారా కళ్ళు తెరవండి యానం రీజెన్సీ పరిశ్రమ తెరవకుండా మల్లాడి అడ్డంకులు రీజెన్సీ నాయుడు మల్లాడి కాళ్ల వద్దకు రాలేదని అక్కసుతో మల్లాడి సైంధవ పాత్ర??మల్లాడి సీ.ఎం రంగస్వామితో కలిసి పుదుచ్చేరిలో
రీజెన్సీ పరిశ్రమకు అడ్డంకులు సృష్టిస్తున్నట్లు బహిరంగంగా చర్చించుకుంటున్న యానం నియోజవర్గ ప్రజలు.యానాం ప్రజలు పై కక్షసాధింపు దిశగా మాజీ శాసనసభ్యులు మల్లాడి కృష్ణారావు 2012 సంవత్సరంలో ఆయన చేసిన వికృత చేష్టలకు రీజెన్సీ పరిశ్రమ మూతపడిన విషయం యానంలో కాదు ప్రక్కరాష్ట్రంలో ఉన్న ప్రతీ-ఒక్కరికి తెలుసునని యానం నియోజకవర్గం ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.
అలాంటి మూతపడిన సంస్థని 2021ఎలక్షన్ లో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ విజయం సాధించిన తరవాత ఎలెక్షన్ లో హామీ ఇచ్చినట్టుగానే అటు-యాజమాన్యంతో ఇటు-పుదుచ్చేరి ప్రభుత్వంతో అలాగే ఢిల్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లికి కొంత మంది నాయకులతో చర్చలు జరిపి మూతపడిన సంస్థని తిరిగి ప్రారంభించడానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ విశిష్టమయిన కృషి చేశారని,ఇదిలా ఉంటే యానంలో ఉన్న ప్రజలు తనను ఎన్నికల్లో వ్యతిరేకించారని మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని అడ్డం పెట్టుకుని రీజెన్సీ సంస్థకు ప్రభుత్వం నుండి కొన్ని అనుమతులు లేకుండా అడ్డుపడుతున్నట్లు పుదుచ్చేరిలో ఉన్న కొంతమంది అధికారులు ద్వారా విశ్వసనీయ సమాచారం అందినట్లు
వినికిడి..రాజకీయంగా మల్లాడి కృష్ణారావు మనుగడ అంతరించిపోతున్నదని రాజకీయంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మీద కక్ష-సాధింపులు చేయలేక ప్రజలపై ఇలాంటి కక్ష-సాధింపు చేయడంపై మల్లాడిపై యానం స్థానికులు మరింత ద్వేషించుకునే స్థాయికి మల్లాడి వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుకోవడం జరుగుతుంది.అదే కాకుండా కంపెనీ తెరుచుకుంటే యానం ప్రజలు మళ్లీ గొల్లపల్లికి విజయకేతన అందిస్తారనే భయంతో రీజెన్సీ పరిశ్రమను తెరవకుండా మల్లాడి అడ్డుపడుతున్నట్లు పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.
ఇంతవరకు కంపెనీ పక్కరాష్ట్రంకి వెళ్తున్నట్టు వస్తున్న సమాచారంపై యాజమాన్యం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదని పలువురు చర్చించుకుంటున్నారు.
ఏదేమైనా యానం ప్రజలకు మంచి చేయడానికి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ చేస్తున్న ప్రయత్నాన్ని మాజీ ఎమ్మెల్యే మల్లాడి అడ్డుపడుతున్నట్లు అదే విధంగా యానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు గడిచిన మూడు సంవత్సరాల నుండి మల్లాడి అడ్డుపడుతున్నట్లు యానం నియోజవర్గ ప్రజలు వాపోతున్నారు. మల్లాడికి 25 ఏండ్లు అనుభవం ఉన్న నాయకుడు ప్రజల మనిషి అని చెప్పుకునే వ్యక్తి ఇలాంటి నీచమైన బుద్ధితో వ్యవహరిస్తున్న తీరును వయసుతోపాటు బుద్ధి కూడా మందగించిందని పలుగ్రామాల్లో మహిళలు యువత మరియు గ్రామపెద్దలు భారీ ఎత్తున మల్లాడిపై విమర్శలు కురిపిస్తున్నారు. మల్లాడి తనధోరణి మార్చుకోకపోతే వచ్చే రెండేళ్లు ఇలానే వ్యవహారం కనిపిస్తే వచ్చే ఎన్నికలలో మల్లాడికి మరింత వ్యతిరేకత చూపించే విధంగా ప్రజలు ఆలోచనలో ఉన్నారని వివిధ వర్గాల పెద్దలు మాట్లాడుకుంటున్నట్టు వినికిడి.యానం ప్రజలకు మంచి జరిగితే చూడలేని స్వార్ధపరుడు మల్లాడి అని అలాంటి వారికి పదవులు అంటగడితే మరో 25 ఏళ్లు యానం ప్రాంత ప్రజల్ని బానిసలు చేసి యానం ప్రాంతాన్ని భూస్థాపితం చేయడానికి కూడా మల్లాడి వెనకాడడని పలువురు నాయకులు మాట్లాడుకోవడం చర్చనియాంశంగా మారింది.మల్లాడి 25 ఏళ్ల పాలనలో యానం ప్రజలకు చేసింది ఏమీ-లేదని మల్లాడి ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి కూడా యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సరి చేయలేకపోయాడని, మల్లాడి మంత్రిగా-చైర్మన్ గా-ఎమ్మెల్యేగా- ఉండి యానం నియోజవర్గ ప్రజలకు సరైన విధ్యా- వైద్యం-ఉపాధి-త్రాగునీరు-నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేని ఘనత కూడా మల్లాడి దేనని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు అవసరమైన ఏ-సౌకర్యాలు కూడా మల్లాడి చేయలేకపోయాడని, యానం నియోజకవర్గం లో సుమారు 100 కు పైగా పరిశ్రమలు ఉండేవని మల్లాడి వచ్చిన తర్వాత ఒక్కొక్క పరిశ్రమ కనుమరుగైపోయాయని యానం నియోజవర్గ ప్రజలకు మల్లాడి చేసింది ఏవి లేదని- శూన్యమని వరద వచ్చి కొట్టుకుపోయే నదీ- పరివాహక ప్రాంతం ఐలాండ్ నెంబర్ 5 లో వృధాగా సుమారుగా 6 కోట్లు ప్రజాధనం ఖర్చు పెట్టిన ఘనత కూడా మల్లాడిదే అని, ధవలేశ్వరం నుండి యానం వరకు కోట్ల రూపాయలతో త్రాగునీరు పైపులైను వేసినా రైతులకు- ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా చేయలేక పోయాడని మల్లాడి యానం నియోజకవర్గంలో ప్రజలకు ఎందుకు ఉపయోగపడని బొమ్మలు-దిమ్మలు-చైనా ఫౌంటైన్లు మాత్రమే కట్టాడని, పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.

# ఉద్యోగుల బదిలలోన్యాయము జరుగుతుందా.

యర్రగొండపాలెం (**అఖండ భూమి**)
పుల్లలచెరువు ఉద్యోగుల బదిలలో ఈ సారిఅయిన పశ్చిమ ప్రాంతానికి న్యాయము జరుగుతుందా! ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతముఅయినా యర్రగొండపాలెం. దోర్నాల. పెద్దరవీడు. పుల్లలచెరువు మండలలో వెలుగు సిబ్బంది అనగా ఏ. పి. యం. సి. సి. నియామకములో మొదటనుంచి ఈ ప్రాంతానికి జిల్లా అధికారులు వివక్షత చూపిస్తు ఈ ప్రాంతములో ఉన్న సీసీ కాలి స్థానాలను భర్తీ చేయకుండా జిల్లాకు దగ్గర ఉన్న ప్రాంతాలు అయినా మైదానప్రాంతాళలోనే ఎక్కువ సిబ్బందిని బదిలీ చేస్తూ జిల్లాకు దూరంగా ఉన్న ప్రాంతాలైన పశ్చిమ ప్రకాశం యర్రగొండపాలెం. దోర్నాల పెద్దారవీడు త్రిపురాంతకం పుల్లలచెరువు మొదలగు ప్రాంతాలకు అన్యాయం చేనస్తా వివక్షత చూపిస్తున్నారు అందువలన పశ్చిమ ప్రాంతముజిల్లాకు దూరంగా ఉన్న ప్రాంతాలతో డి. ర్. డి. ఏ,-వెలుగు పథకాలు పొగ్రెస్ రిపోర్ట్ లో వెనుకబడిపోతున్నాయి జిల్లా స్థాయి రివ్యూ మీటింగులలోనూ తేలికన్ఫిరెన్స్ లోను పశ్చిమ ప్రాంతములో ఉన్న సిబ్బందిని కొరతతో పొగ్రెస్ లో జిల్లా దగ్గర ఉన్న ప్రాంతాలలో పోటీపడలేకపోచున్నారు
ఈ ప్రాంతములో స్పెషల్ ప్రజాక్ట్ గా (ఐ. టీ. డి. ఎ )చెంచు క్రింద పుల్లలచెరువు. యర్రగొండపాలెం
పుల్లలచెరువు మొదలగు ప్రాంతాలు ఉన్నాయి ఒక్కొక్క మండలానికి ఒక్కక్క సీసీ ఉండాలి ఒక దోర్నాల మండలానికి సీసీ ని ఇచ్చారు 5 సం. నుండి పుల్లలచెరువు మండలానికి యర్రగొండపాలెం. సీసీ లేరు అంతేకాకుండా గత 5 సం నుండి దోర్నాల మండలానికి ఒక ఎ. పి. యం. (చెంచు )ను ఇవ్వాలి కానీ ఎప్పటికి ఇవ్వలేదు అందుచేత సిబ్బంది కొరత ఉన్నందువల్లన్న చెంచులకు అందవలసిన పథకాలు అందకుండా వారు అభివృద్ధి దూరవ్వై పోతున్నారు అంతేకాకుండా పుల్లలచెరువు మండలానికి ఎప్. పి ఓ. సీసీ ఉండాలి కానీ 5 సం నుండి ఆ పోస్ట్ కాళ్లినే ఉంది అయిన జిల్లా అధికారులు పట్టించుకోకుండా ఉన్నందున రైతు మిత్ర గ్రూపులకు సహాయము అందకుండా పోయింది ఈ సారియానా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతానికై దృష్టి పెట్టి న్యాయము చేస్తారని ఆసిస్తున్న పశ్చిమ ప్రజలు. మరొక విషయం గత సం 2022-2023సం లలో మహిళ శక్తి పథకం క్రింద ఒకొక్క మండలానికి ఒక్క ఆటో చొప్పున ఆటో టార్గెట్ ఇచ్చేనారు ప్రకాశం జిల్లాలో 38మండలలికి 38ఆటో ఇచ్చారు అందులో యస్సి. ఎస్టీ. లబ్దిదారులకు వెలుగు సిబ్బంది ఇప్పించివలసిన బాధ్యత వారిపై ఉంది కానీ గత ఆర్థిక సం 2022-2023 సం 12 ఆటో లు మాత్రమే జిల్లాలో ఐదారుగురు మాత్రమే గ్రౌండింగ్ మాత్రమే చేసి ఎపించడం జరిగింది కానీ పుల్లలచెరువు మండలంలో పనిచేయుచున్న ఏ. పి. యం. ఎక్కువ శ్రద్ద తీసుకొని యస్సి -1
ఎస్సి -2 ఆటో లు పేదల పట్ల పశ్చిమ ప్రాంతాముతో ఉన్న నిబద్ధతను పేదలపట్ల అంకితభావముతో పనిచేసి సిబ్బందిని ఈ ప్రాంతానికి నియమిచ్చుకోవాలని ఈ ప్రాంతాప్రజలు కోరుకొనుచున్నారు
జిల్లా గ్రామీణభివృద్ధి శాఖలో ఒకే పోస్ట్ లో 20సం నుండి పనిచేసి వెక్తులను కొనసాగిస్తున్నారు అంతేకాకుండా జిల్లలో దగ్గర ఉన్న సిబ్బందిని సం తరబడి జిల్లా హెడఆఫీసులో అవకాశం కల్పిస్తున్నారు జిల్లాలకు దూరంగా ఉన్న సిబ్బందిని హెడఆఫీసులో అవకాశం లేకుండ చేస్తున్నారు

# పేద,సాదారణ ప్రజలకు తప్పనున్న తిప్పలు.

**- చనిపోయిన వారిని ఉమ్మడి వరంగల్ ,ములుగు జిల్లాలో ఎక్కడినుండి ఎక్కడికైనా**

## - ఉచితంగా ఇంటి వద్దకు తీసుకెళ్లనున్న పార్ధీవ వాహనం.

**- ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్.**



ములుగు నియోజకవర్గం, (**అఖండ భూమి**)
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని ఎంజీఎం ఆసుపత్రి నుండి మొదలుకొని ములుగు,భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం, హన్మకొండ, జిల్లా ఆసుపత్రులకు మనం ఎదో ఆరోగ్య సమస్యల మీద, మనమో, లేక మన బంధువులూ ఎవరికైనా ఎలాంటి అత్యవసర సేవలకై చిన్నా ఆసుపత్రుల నుండి జిల్లా ,ఆ పైన ఉన్న ఆసుపత్రిలో దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే వారి పార్థివ దేహాన్ని ఇంటికి తరలించడానికి ఒకానొక సందర్భంలో చేతిలో రూపాయి ఉండదు. అయిన ఏదైనా ప్రయివేటు వాహనాన్ని మాట్లాడుకునితీసుకు రావాలంటే, వేల రూపాయల చెల్లించాల్సి వస్తుంది కానీ జీవికె,ఈ ఎమ్ ఆర్ ఐ హైదరాబాద్ సంస్థ వారు మారూ మూల ఏజెన్సీ చివరి ప్రాంత ప్రజలకు ఉచితంగా శవాలను తరలించడానికి ములుగు జిల్లా ఆసుపత్రి,ఎంజీఎం ,భూపాలపల్లి లో ఒక్కొక్క పార్థివ వాహనాలను సిద్ధం చేసింది, ఐటిడిఎ పరిధిలోని ప్రాథమిక,కమ్యూనిటీ,జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఎవరైనా చనిపోయినవాళ్ళు ఉంటే వారు సంబంధిత వాహన నిర్వహణాధికారికి సమాచారం ఇవ్వగా స్వంత జిల్లాల నుండి పక్క జిల్లాల వరకు ఉచితంగా తీసుకెళ్తారని ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలంతా ఈ ఉచిత పార్థివ వాహనాలనువినియోగించుకోవడానికి 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వొచ్చు లేదా 9121232224 కి కాల్ చేసిన ములుగు జిల్లా నుండి ఎక్కడికైనా వాహనాలు సమకురుస్తామని అన్నారు.
సంపాదించాల్సిన నంబర్లు:
ఎంజీఎం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఎక్కడికైనా తీసుకెళ్లడానికి 9121108726 కి సంప్రదించాలి,హన్మకొండ జిఎంహెచ్నుండి9492743413 భూపాలపల్లినుండి9154269788 కి సంప్రదించాలి, ములుగు జిల్లా నుండి మొదలుకొని భద్రాద్రి కొత్తగూడెం వరకు కి 9121232224 సమాచారం ఇస్తే మీకు ఉచిత పార్థివ వాహనాలను పంపిస్తామని ములుగు జిల్లా108,102,1962 పార్థివ వాహనాల ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు, ప్రజలు ఈ ఉచిత సేవలు వినియోగించుకోవాలని సూచించారు.


# వాహనదారులు అన్ని రికార్డులతో ప్రయాణం చేయాలి



గొలుగొండ.(**అఖండ భూమి**)
అనకాపల్లి జిల్లా వాహనదారులందరూ తప్పనిసరిగా అన్ని రికార్డులతో ప్రయాణం చేయాలని గొలుగొండ ఎస్సై కృష్ణ రావు తెలిపారు సోమవారం మండలంలో కొత్త మల్లంపేట లో వాహనాలను తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రయాణికులతో ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలతో ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఎదురుగా వచ్చే వాహనాలను చూసుకుంటూ డ్రైవింగ్ చేయాలని ఆయన అన్నారు అలాగే కార్ డ్రైవింగ్ చేసే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలి అన్నారు వాహనాల అన్ని రికార్డులను తమ వెంట ఉంచుకొని ప్రయాణాలు కొనసాగించాలని ఆయన తెలిపారు ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ లేకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు


# ఏ ఎల్ పురంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**భారీ ఎత్తున అన్న సమరాధనా కార్యక్రమం**



గొలుగొండ (**అఖండ భూమి**)
శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలును మండలంలో వివిధ ప్రాంతాల్లో భక్తులు కనులు పండుగగా నిర్వహించారు గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామం గొల్ల వీధిలో ఉన్న శ్రీకృష్ణుడు ఆలయం సోమవారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఏ యల్ పురం మాజీ ఉపసర్పంచ్ గొంప శ్రీనివాసు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బోనాల వేళ ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం.



మంగపేట , (**అఖండ భూమి**)
మంగపేట మండలం ,కొత్త మల్లూరు లో ఆదివారం, మధ్యాహ్నం సమయంలో, ఓ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది.మంగపేట మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాముల, వ్యక్తికి సంబంధించిన ఇల్లు. పట్టపగలు అందరు చూస్తుండగానే అగ్నికి ఆహుతి అయిపోయింది అయితే ప్రమాదానికి సంబంధించిన కారణాలు ఇంకా తెలియలేదు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.పూర్తిగా, కాలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. రోడ్డున పడ్డామని,కుటుంబ సభ్యులు విలేకరులతో ఏడుస్తూ, బోరున విలపించారు.

# కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లెక్చరర్ బదిలీని ఆపాలి"




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (**అఖండ భూమి**)
కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్ కార్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫారెస్టరీ విభాగంలో లెక్చరర్ గా బోధిస్తున్న సుచారన్ బదిలీని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు ఫారెస్టరీని అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య 160 పైగా ఉంది గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఫారెస్టరీ విద్యార్థులకు బోధిస్తున్న సుచరణ్ బదిలీ ఇక్కడ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు ఫారెస్టరీ సబ్జెక్టు బోధించడానికి ఇక్కడ అధ్యాపకుడు లేకపోవడం ఇక్కడున్న విద్యార్థులకు నష్టం జరుగుతుంది కావున ఉన్నంత అధికారులు స్పందించి తక్షణమే ఈ బదిలీని ఆపాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అలాగే గత సంవత్సరం ప్రవేశపెట్టిన బీబీఏ రిటైల్ ఆపరేషన్ కోర్సుకి ఫ్యాకల్టీ కొరత ఉంది అధికారులు విద్యార్థులు సమస్య ను దృష్టిలో పెట్టుకొని తక్షణమే బి బి ఏ రిటైల్ ఆపరేషన్ కోర్స్ కి అధ్యాపకులని నియమించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ ககార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సాయిరాం, శివ , సాయికిరణ్, అబిలాష్,శరవణ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

# షీ టీం, సైబర్ క్రైమ్ పై అవగాహన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి లో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల లో పోలీసు కళాబృందం వారు కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమములో షీ టీం, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవాలని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, షీ టీం సిబ్బంది, ఏ హెచ్ టి యు, సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కొద్దిరోజుల క్రితం కామారెడ్డి జిల్లా వివిధ మండలాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నారు. కాగా వారు సంబంధిత కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్లు పోయినట్టు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గతంలో పోగొట్టుకున్నసెల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి అట్టి వాటిని సోమవారం ముగ్గురు వ్యక్తులైన కొండాపూర్ గ్రామానికి చెందిన జయరాంరెడ్డి. లింగాపూర్ గ్రామానికి చెందిన రాగుల రాజు, బీసీపెట్ గ్రామానికి చెందిన గుర్రాల సత్తయ్య,లకు అందజేశారు.

# కామారెడ్డిలో శ్రీ యశోద హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారుడు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ.



కామారెడ్డి జిల్లా **(అఖండ భూమి)**
ఈరోజు కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ యశోద షుగర్ మరియు దంత వైద్యాశాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ చేతుల మీదుగా శ్రీ యశోద హాస్పిటల్ తో పాటు దంత వైద్య దావకానను ప్రారంభించారు. ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి సిబ్బంది సహకరించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు, వైద్యులు పాల్గొన్నారు.

# విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించే అధ్యాపకునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## – గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**(అఖండ భూమి)**
ఆదివాసీ విద్యార్థినీల పట్ల అనభ్యంగా ప్రవర్తిస్తున్న ఎకనామిక్స్ లెక్చరర్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని,చర్ల జూనియర్ ప్రభుత్వ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ పై నోడల్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర గోండ్వానా సంక్షేమ పరిషత్ పాయం సత్యనారాయణ,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్,లీగల్ అడ్వైజర్ పర్షిక సోమరాజు డిమాండ్ చేశారు.

భద్రాచలం ఐటీడీఏ ఆవరణలో మానవహక్కుల సంఘము జిల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ...చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ చదువుతున్న మహిళ విద్యార్థినిల పట్ల ఎకనామిక్స్ లెక్చరర్ వెంకన్న అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పిల్లల పట్ల బూతులు మాట్లాడుతున్నారని పిల్లలను మానసికంగా హింసిస్తున్నారని పిల్లల పైన చేతులు వేస్తున్నారని ఈ విషయం ఆదివాసి మహిళా పిల్లల పట్ల ఎకనామిక్స్ లెక్చరర్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు ఈ విషయం పైన కళాశాలకు వెళ్లి చదువుతున్న ప్రథమ ద్వితీయ విద్యార్థినిలను అడిగి విచారణ చేపట్టి వారి నుండి విషయాలు సేకరించి తక్షణమే ఆ లెక్చరర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనియెడల భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఆదివాసీల మహిళ విద్యార్థినీలతో ధర్నా చేసి న్యాయపోరాటం చేస్తావని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అడ్వకేట్ కోర్స నరేష్,కాక సురేష్ పాల్గొన్నారు.

# ఫీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి-ఎస్ ఎఫ్ ఐ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఎస్ఎఫ్ఐ కార్యాలయం లో సోమవారం ముఖ్య నాయకత్వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముక్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లోని విద్యార్థులు స్కాలర్షిప్ లు రాలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వ కళాశాలలో కూడా విద్యార్థులు డబ్బులు కట్టి సర్టిఫికెట్స్ తీసుకెళ్తున్నారని అదేవిదంగా హాస్టల్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మెస్ ఛార్జ్ లు పెంచాలని అన్నారు. అదేవిదంగా విద్యా రంగం లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పాఠశాల నుండి యూనివర్సిటీలవరకు అనేక మౌళిక సదుపాయాలు లేవని, మర్గుదొడ్లు, మంచి నీటి సమస్యలు, పరిష్కరించాలని, మధ్యాహ్నం భోజనం పథకానికి ఎక్కువ నిధులు కేటాయించాలని, పౌష్టికాహారం అందించాలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. అజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, జిల్లా కమిటీ సభ్యులు సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా నిర్ణయం దేశానికి గర్వకారణయి-నా రెడ్డి మోహన్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిది **(అఖండ భూమి)**



హైడ్రా నిర్ణయం దేశానికి గర్వకారణమని కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ కాంగ్రెస్ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో భాగంగా చెరువులు కుంటలు కబ్జాలు చేసిన సినీ హీరోలపై మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకుల కబ్జాలపై కొరడా జులిపించడం దేశంలోనే ఇలాంటి సాహనం చేయడం మొదటిసారి అన్నారు. నిజాయితీ ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఇలాంటి విధానాన్ని ముందు అన్ని జిల్లా కేంద్ర, మండల కేంద్రం, గ్రామాల్లో చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను చెరువులను కుంటలను కాపాడాలని ప్రభుత్వంలో ఉన్న మంత్రులందరూ కూడా దానికి సహకరించాలని అన్ని పార్టీల నాయకులు కూడా ప్రజలు కూడా సహకరించాలని పత్రికా ప్రకటనలో కోరారు.

# కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత..మదర్ థెరిసా...

## – కొమ్మగిరి వెంకటేశ్వర్లు

భద్రాచలం**(అఖండ భూమి)**



భద్రాచలం పట్టణంలో స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయంలో సోమవారం విశ్వమాత మదర్ థెరిస్సా 114 వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....
యుగోస్లేవియాలో పుట్టి భారత దేశానికి ఉపాధ్యాయురాలిగా వచ్చిన ఆగ్నెస్ గోన్నా బొజాక్ష్యూ మదర్ తెరిసా గా తన సామాజిక సేవల ద్వారా ప్రపంచస్థాయి గుర్తింపును పొంది 'అమ్మ' అయ్యారని,ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కలకత్తా
మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని,తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరీ సాయమందించి అమ్మగా మారిందని అన్నారు.భారతీయులతో 'అమ్మ'అని పిలిపించుకున్న అంతటి మహోన్నత వ్యక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని.1910 ఆగష్టు 26న యుగోస్లేవియాలో జన్మించిన మదర్ థెరిసా అసలు పేరు ఆగ్నెస్ గోన్సా బొజాక్ష్యూ అని గుర్తు చేశారు.భారతదేశంలోని కోల్ కత్తాలో స్థిరపడి అనారోగ్యంతో థెరీసా రాయడానికి వీల్లేనంత దయనీయ స్థితిలో రోగంతో బాధపడ్తున్నవారిని అక్కున చేర్చు
కున్న అంటుకుంటుందోనని కుటుంబ సభ్యులు రోడ్డున పడేసిన అభాగ్యులను మదర్ థెరీసా పుణ్యమా అని కోలుకున్నారని అన్నారు.ప్రభుత్వాలు, సంస్థలు ఆమెను కీర్తించినప్పటికీ విమర్శలను కూడా ఎదుర్కొని వాటికి తన సేవతో సమాధానం చెప్పిన విశ్వమాత మదర్ థెరిస్సా మనందరికీ ఆదర్శమని ఆమె సేవలో మనమంతా పయనించాలని పిలుపునిచ్చారు.మదర్ థెరిస్సా ఆశయ సాధన కోసం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళ సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు లంక యుగంధర్ రావు,అప్పన్న దాసు బాబు,భూక్య కిషన్,
బొక్క పున్నమయ్య,బర్ల జాన్ కుమార్,మారం ఈశ్వర్ రెడ్డి,కోట ప్రభాకర్ రావు,కనుక వెంకటేశ్వర్లు, విష్ణు,భూకే శిల్ప,తలపాల అప్పారావు,కంభంపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని లింగాపూర్ 11 వ వార్డ్ అంగన్వాడీ కేంద్ర సంఖ్య 4 లో ఈ రోజు 26/8/24 సోమవారం నాడు కృష్ణాష్టమి పురస్కరించుకొని కేంద్రం లోని పిల్లల చేత శ్రీకృష్ణ వేషధారణ, గోపికల వేషధారణ తో ముస్తాబు చేయించి చిన్న చిన్న పాటలతో నృత్యాలు చేయించి చెట్టు పై కృష్ణుణ్ణి ఉంచారు.ఈ కార్యక్రమ నిర్వహణలో అంగన్వాడీ టీచర్ ఉమారాణి వైద్య,ఆయా లక్షిమి కేంద్రంలో ని పిల్లలు పాల్గొని జై కృష్ణ,జై కృష్ణ అనే నినాదాలు చేశారు.

# కామారెడ్డి జిల్లాలో కాచాపూర్ లో పిఎసిఎస్ ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రం లో నే మొదటి పి ఎసిఎస్ కామారెడ్డి జిల్లా కాచాపూర్ లో ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటైన పి ఎసిఎస్ కావడం చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.దీనికోసం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్అలి షబ్బీర్ ఎంతగానో కృషిచేసి ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేయించారన్నారు.
గతంలో కాచాపూర్ లో సొసైటీ ఉండేదని,అక్కడి రైతులు డిఫాల్ట్ కావడం వల్ల అక్కడ సొసైటీని గత పది సంవత్సరాల క్రితం రద్దయిందన్నారు. అక్కడి రైతులను బస్వాపూర్ సొసైటీకి మార్చారన్నారు.దీంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదురుకున్నారని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ధర్నాలు చేసి రోడ్లెక్కి ఎంతో ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి సోమవారం కాచాపూర్ గ్రామానికి సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో షబ్బీర్ అలీని ఘనంగా సన్మానించి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బిక్కనూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న బైక్ ఒకరి మృతి

అశ్వాపురం,**(అఖండ భూమి)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ఆనందపురం, సీతారాంపురం రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఆగి ఉన్న ఆటోను బైక్ ఢీకొనడంతో మండలంలోని కట్టవారిగూడెం గ్రామానికి చెందిన కురుసం సురేందర్ (22) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు అశ్వాపురం ఎస్సై తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.ఎవరు పంచారు అనేది ముఖ్యం కాదు ఎవరు మంజూరు చేయించారనేది ముఖ్యమన్నారు.
మేము బేశ జాలాలకు వెళ్ళమని పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచిని మాత్రమే కోరుకుంటామన్నారు.అలాగే రుణమాఫీ పై కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయని,కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల్లో పోడు భూములు అసైన్మెంట్ భూములపై రుణాలు రద్దు కాలేదని అంటున్నారన్నారు.దీనిపై షబ్బీర్ అలీ వెంటనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడానన్నారు.ఎవరు కూడా అధైర్యపడవద్దని అందరి రుణాలు మాఫీ జరుగుతాయని మూడో విడత రెండు లక్షల రుణమాఫీ కూడా మొదలైందని తెలిపారు.ఎవరికి రుణమాఫీ జరగలేదో వారందరూ తమ తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అందరికీ రుణ మాఫీ జరిగేలా చూస్తానన్నారు.

# సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా కమలాదేవి కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కాటేదాన్ కు చెందిన ఐవీఎఫ్ సభ్యులు ఓరుగంటి మల్లేష్ గుప్తా మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 24వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజంలో రక్తదానం యొక్క ఆవశ్యకతను చాటిచెబుతున్న ఓరుగంటి మల్లేష్ గుప్తాను ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందించారు.ఐవీఎఫ్ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలన్నారు.

# విద్యుత్ షాక్ కు గురై మహిళా మృతి



పినపాక **(అఖండ భూమి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం పినపాక మండలం పాండురంగాపురం గ్రామంలో కొమరం సమ్మక్క, వయస్సు 22 సంవత్సరాలు,భర్త సర్వేశ్వరరావు అనే మహిళ విద్యుత్ షాక్ తో సోమవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ షాక్ సంబంధించిన కారణాలను పరిశీలించారు.అలాగే స్థానికులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి....

## - ప్రజావాణిలో బండారు శరత్ బాబు నేతృత్వంలో వినతి పత్రం అందజేత




భద్రాచలం,**(అఖండ భూమి)**
భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ విద్యుత్ శాఖ అధికారి సబ్ ఇంజనీర్ రాజారావుకి మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో స్థానిక ప్రజలు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ...నాలుగవ వార్డు పరిధిలో కాలేజీ గ్రౌండ్ వెనుక రామచంద్ర కాలనీలో ఉన్న స్తంభాలకు స్ట్రీట్ లైట్ వైర్లు వేయాలని, అదేవిధంగా ఆర్ రాముడు ఇంటిముందు రెండు కొత్త స్తంభాలు,గొల్ల బజార్ నుండి ముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లే దారిలో రెండు కరెంటు స్తంభాలు వేయాలని కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల వర్షాలు వరదల సమయంలో విద్యుత్ అధికారులు ఎంతో సమర్థవంతంగా పనిచేసే పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కృషి చేశారని ఈ సందర్భంగా బండారు శరత్ బాబు విద్యుత్ అధికారులను అభినందించారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ కొన్ని సాంకేతిక సమస్యల వల్ల అందరికీ అందటం లేదని విద్యుత్ అధికారులు దృష్టి సారించి అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కే సమ్మయ్య,కె ఎస్ ఎల్ వి ప్రసాద్,వై శ్రీనివాసరావు, రామకృష్ణ,కే శ్రీనివాసరావు,డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపహాడ్ **(అఖండ భూమి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ సుమారు 14 లక్షల రూపాయలు చెక్కులు 50 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,పేదల ప్రభుత్వం అని పేదలకు అండగా ఉంటుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు పేద వాళ్ళని ధనవంతులు చేసే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టారని ఉచిత కరెంటు విషయం కానీ ఉచిత గ్యాస్,రైతులకు రుణమాఫీ త్వరలో ఇందిరమ్మ ఇల్లు 9 నియోజకవర్గంలో ఉన్న పేదలకు అత్యధికంగా అందే విధంగా చూస్తానని అలాగే మీ మండలంలో మీ గ్రామంలో ఉన్న ప్రతి సమస్య నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, మన ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే సారపాక గ్రామంలో మూడున్నర కోట్లతో డ్రైనేజ్ సీసీ రోడ్లు నిర్మించామని అలాగే బూర్గంపహాడ్ మండలం మొత్తం మీద రెండు కోట్ల పైనే వ్యయంతో సిసి రోడ్లు మంజూరు చేశానని బూర్గంపహాడ్ మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు.అనంతరం మొరంపల్లి బంజర్ లో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ రోగులతో మాట్లాడి వైద్యులకి తగు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరారెడ్డి,మండలం ఉపాధ్యక్షులు కనితి కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెల్లా వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు కాటం వెంకటేశ్వర రెడ్డి,భజన సతీష్ భజన ప్రసాద్, అంజనాపురం మురళి,గాంధీ, సాంబ,కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల సభ్యురాలు కామేశ్వరి దేవి,గుగులోత్ దేవి,కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గోనె రేణుక, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం కార్యదర్శి రహీం ఖాన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ జెడ్పిటిసి



బెల్లంపల్లి **(అఖండ భూమి)**
:తాండూర్ మండలం సీనియర్ నాయకులు తాజా మాజీ జెడ్పిటిసి సాలిగామ బాణయ్య సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బాణయ్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం చైర్మన్ సల్వాజి మహేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, ఐఎన్టియూసి నాయకులు పేరం శ్రీనివాస్,మాజీ కో అప్షన్ రహేమత్ ఖాన్,నాయకులు మాస వెంకటస్వామి,సల్వాజి గాంధీ,కంపెల్లి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

# కోదండరామ్ కు శుభాకాంక్షలు తెలిపిన..డాక్టర్ మధు శేఖర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**
గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులై. శాసనమండలిలో అడుగు పెట్టిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ ను ఆర్మూర్ చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మధు శేఖర్. డాట్స్ వైస్ చైర్మన్ డాక్టర్ సురేష్ చంద్ర హరి లు సోమవారం కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డాట్స్ కన్వీనర్ గా. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన టీజేఏసీతో కలిసి పనిచేసిన అనుభవాలను డాక్టర్ మధు శేఖర్ గుర్తు చేసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యం విద్య ఉపాధి రంగాలలో మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

# హౌసింగ్ బోర్డ్ లో కృష్ణాష్టమి వేడుకలు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ. దుర్గామాత ఆలయంలో మోహన్ దాస్ హేమలత. దంపతులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడిని ఉయ్యాలలో వేసి జోల పాట పాడి. హారతులు ఇచ్చారు. అనంతరం మోహన్ దాస్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని. సోమవారం అభిషేకం. అర్చనలు చేశామన్నారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలకు వారు కృష్ణాష్టమి వేడుక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్ దంపతులు. వేముల ప్రకాష్ దంపతులు. రాస ఆనంద్. విఠోబా. రాహుల్. గణేష్. రూప. మీనా. హేమ. చంద్రకళ భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పర్యటన..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో మహిళా. శిశు దివ్యాంగుల. వయో వృద్ధుల సంక్షేమ. అలింకో ద్వారా నిర్వహిస్తున్న ఉచిత ఉపకరణముల ప్రత్యేక నిర్ధారణ శిబిరాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని. 11 గంటలకు గోవింద్ పెట్ గ్రామంలో. మధ్యాహ్నం 12 గంటలకు చేపూర్. ఒంటిగంటకు మగ్గిడి. ఖానాపూర్. మూడు గంటలకు అంకాపూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇండ్లు నీట మినిగిన బాధితులకు ఆకలి తీర్చిన తిలక్ స్టేడియం వాకార్స్



బెల్లంపల్లి **(అఖండ భూమి)**
తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్ దళితవాడ 12వ వార్డు రైల్వే అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇండ్లు నీట మునిగి సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురు చూస్తున్నా వారికీ సోమవారం రోజు బాధితులకు వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వారందరికీ అన్నదానం చేయడం జరిగింది.దాదాపు ఏడు కుటుంబాలు 40 మంది పైగా రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ శ్వేత శ్రీధర్,కౌన్సిలర్ నెల్లి రమేష్,కాంగ్రెస్ నాయకులు,ఠాగూర్ లక్ష్మీ,ఆకర్స్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజన్న,రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లీ జయరాం యాదవ్,గరిగే రాజ్ కుమార్, భోగ శ్రీనివాస్,ముత్తె వెంకటరాజం,గంట శ్రీనివాస్, నాగుల లింగయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

# సెప్టెంబర్ 16న. రైతు సత్త చాటుతాం..

## -రైతు ఐక్య కార్యాచరణ కమిటీ
## -షరతులు లేని రుణమాఫీ చేయాల్సిందే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**
సెప్టెంబర్ 15 వరకు షరతులు లేని రెండు లక్షల రుణమాఫీ. ఎకరానికి 7500 రైతు భరోసా. 500 బోనస్ ఇవ్వకపోతే సెప్టెంబర్ 16న. ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతు సత్తాను చాటుతామని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ హెచ్చరించింది. ఆర్మూర్ పట్టణంలోని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం కార్యాలయంలో సోమవారం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రభాకర్. యాదగిరి గౌడ్. లింగారెడ్డి. నూతుల శ్రీనివాస్ రెడ్డి. విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 24న. రైతు జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మూడు నియోజకవర్గాల రైతులు చలో ఆర్మూర్ ను విజయవంతం చేసినందుకు రైతులకు. సహకరించిన పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ. సెప్టెంబర్ 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేని రుణమాఫీ. రైతు భరోసా. బోనస్ ఇవ్వకుంటే సెప్టెంబర్ 16న. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని. మంత్రులు ఇష్ట రాజ్యాంగ మాట్లాడుతున్నారని. రైతు కుటుంబాన్ని రైతులే ధ్రువీకరించుకొని నిర్ధారించే విధంగా యాప్ ని తయారు చేశామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని. తప్పుడు డిక్లరేషన్ ఇస్తే రికవరీ చేస్తామని చెప్పడం సరికాదని. ప్రభుత్వం యాప్ ఆలోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేనియెడల. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రైతులపై పెట్టిన కేసులను ఉపాధించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవరాం. సఖి. సుధాకర్. సంతోష్ రెడ్డి. తిరుపతిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజారెడ్డి. లోకా రాములు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధి కోసం 25 వేల విరాళం..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ మండలంలోని పిప్పిరి గ్రామస్తుడైన రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రామచంద్రారెడ్డి 80వ. జన్మదినం సందర్భంగా గ్రామంలోని లింగమయ్య దేవాలయ అభివృద్ధి కోసం రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ తరఫున 25వేల రూపాయలను ట్రస్ట్ కార్యదర్శి వాసు గౌడ్ ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పిప్పిరి గ్రామానికి గ్రంథాలయం వాటర్ ప్లాంట్ ప్రైమరీ స్కూల్లో విద్యా వాలంటరీను నియమించాలని వారు కోరారు. విరాళం అందుకున్న వారిలో కొమ్ముల భోజేందర్. లింబాద్రి. అర్జున్. అల్లకొండ నరసయ్య లు ఉన్నారు.